మీకు నచ్చిన క్రెడిట్ కార్డు..

ఆర్‌బిఐ కొత్త మార్గదర్శకాలు



5లో.



RNI NO :Title-Code :-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దినపత్రిక

అనుక్షణం ప్రజలపక్షం...



WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త దిన పత్రికలో పనిచేయుటకు

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని

అన్ని జిల్లా, మండల, కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను.

ఎడిటర్ : బిర్రు కరుణాకర్

Cell: 9701249103



సంపుటి - 1 సంచిక - 162 గురువారం 7 మార్చి 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# మా ప్రభుత్వం జోలికొస్తే అంతు చూస్తాం

## పాలమూరు ప్రజాదీవెన సభలో రేవంత్ రెడ్డి

**40 శాతం ఓట్లతో గెలిచిన ప్రభుత్వాన్ని పడగొడతారా?**

**తోక జాడిస్తే కత్తిరించేందుకు కత్తెర నా చేతిలోనే ఉంది: రేవంత్ రెడ్డి**

**ప్రభుత్వాన్ని కూలదోసే దమ్ము ఎవరికీ లేదన్న రేవంత్ రెడ్డి**

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఘర్షణ వైఖరి మంచిది కాదని వ్యాఖ్య**

**భవిష్యత్తులో ప్రధాని కనుక సహకరించకపోతే చాకిరేవు పెడతానని హెచ్చరిక**

2లో.



# 'రైతు నేస్తం' కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

**మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ప్రారంభించిన సీఎం**

**110 రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభం**

**మూడేళ్లలో 2601 రైతు వేదికల్లో అందుబాటులోకి వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లు**



**మార్చి6 (జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం రాష్ట్రవ్యాప్తంగా 'రైతు నేస్తం' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 110 రైతు వేదికల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం ద్వారా రైతుల సమస్యలను పరిష్కరించే వినూత్న కార్యక్రమం 'రైతు నేస్తం'. దశలవారీగా మూడేళ్లలో 2601 రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను అందుబాటులోకి తీసుకువస్తారు. రూ.97 కోట్లతో ఈ ప్రాజెక్టును అమలు చేయనున్నారు. మొదటి దశలో రూ.4.07 కోట్లతో 110 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏర్పాటు చేస్తారు. ఇందుకు సంబంధించి నిధులను ప్రభుత్వం విడుదల చేసింది.

# తెలంగాణలో గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్ష తేదీలను ప్రకటించిన టీఎస్‌పీఎస్సీ

**గ్రూప్ 1కు జూన్ 6న ప్రిలిమినరీ పరీక్ష**

**అక్టోబర్ 21 నుంచి మెయిన్స్**

**ఆగస్ట్ 7, 8 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షలు**

**నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్ 3 పరీక్షలు**

**మార్చి6 (జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్ష తేదీలను టీఎస్‌పీఎస్సీ బుధవారం ప్రకటించింది. తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం విద్యార్థులు ప్రిపేర్ అవుతున్నారు. వారు ఎంతో ఉత్కంఠగా ఎదురు చూస్తోన్న షెడ్యూల్ వచ్చింది. గ్రూప్ 1 నోటిఫికేషన్‌కు జూన్ 6న ప్రిలిమినరీ పరీక్ష ఉంటుంది. అక్టోబర్ 21 నుంచి మెయిన్స్ నిర్వహిస్తారు. గ్రూప్ 1 ద్వారా 563 ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు. గ్రూప్ 2లో 783 ఉద్యోగాలు ఉండగా ఆగస్ట్ 7, 8 తేదీల్లో పరీక్షలు నిర్వహించనున్నారు. 2022లో విడుదల చేసిన గ్రూప్ 3లో 1388 ఉద్యోగాల భర్తీకి రాత పరీక్షలు నవంబర్ 17, 18 తేదీల్లో నిర్వహించనున్నారు.

# ఆచితూచి మాట్లాడండి..

## రాహుల్‌కు ఈసీ సూచన




**మార్చి6 (జర్నలిస్ట్ వార్త):**
దిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఎన్నికల సంఘం కీలక సూచన చేసింది. ప్రజాక్షేత్రంలో ఉన్నప్పుడు ఆచితూచి మాట్లాడాలంది. ప్రధాని మోదీని ఉద్దేశించి గతంలో పనౌతి, పిక్ పాకెట్ వ్యాఖ్యలపై దిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు ఈసీ ఈ సూచనలు చేసిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. అలాగే, ఎన్నికల ప్రచారంలో నేతలు, స్టార్ క్యాంపెయినర్లు వ్యవహరించాల్సిన తీరుపై జారీ చేసిన అడ్వైజరీని అనుసరించాలని సూచించింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా మోదీని ఉద్దేశించి వివిధ సందర్భాల్లో పనౌతి (దురదృష్టవంతుడు), పిక్ పాకెట్ అంటూ రాహుల్ వ్యాఖ్యానించారు. దీనిపై గతేడాది నవంబర్ 23న ఈసీ నోటీసులు ఇచ్చింది. దిల్లీ హైకోర్టు సైతం రాహుల్ వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేసింది. నోటీసులపై చర్యలు తీసుకోవాలని సూచించింది. ఈనేపథ్యంలో ఈసీ తాజాగా సూచనలు చేసింది. ప్రజాక్షేత్రంలో మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని, భవిష్యత్‌లో ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలని పేర్కొంది. గతంలో నోటీసులు అందుకున్న స్టార్ క్యాంపెయినర్లు, అభ్యర్థులు ఎన్నికల నియామావళి ఉల్లంఘనకు మళ్లీ పాల్పడితే తీవ్ర చర్యలు ఉంటాయని ఈసీ హెచ్చరించింది.

# పూర్తయిన మేడారం హుండీ లెక్కింపు...

## రూ.13.25 కోట్ల ఆదాయం

2లో.



**540 హుండీలను వారం పాటు లెక్కించిన అధికారులు**

**క్రితంసారి కంటే రూ.1.79 కోట్ల ఆదాయం**

**హన్మకొండలోని టీటీడీ కళ్యాణ మండపంలో**

**ఎనిమిది రోజుల పాటు మేడారం హుండీల లెక్కింపు**

# రేవంత్ రెడ్డికి తెలంగాణ ఆత్మ లేదు..

**ప్రధాని పక్కన సీటు ఇవ్వగానే గొప్పలు చెబుతారా?: కేటీఆర్ విమర్శలు**

**తెలంగాణ సోయిలేనోడు..**

**సీఎం కావడం మన ఖర్మ అని వ్యాఖ్య**

**దేశం మెచ్చిన ఈ తెలంగాణ నమూనాను... నమో ముందు కించపరుస్తావా..? అంటూ ఆగ్రహం**




**మార్చి6 (జర్నలిస్ట్ వార్త):**
ప్రధాని పక్కన సీటు ఇవ్వగానే గొప్పలు చెబుతారా? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డికి తెలంగాణ ఆత్మ లేదు... తెలంగాణపై గౌరవం అంతకంటే లేదంటూ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. అందుకే తెలంగాణ ఆత్మగౌరవంపై ప్రధాని మోదీ సాక్షిగా రేవంత్ రెడ్డి దాడి చేశారని ఆరోపించారు. 'అసలు తెలంగాణ సోయిలేనోడు.. సీఎం కావడం మన ఖర్మ.. తెలంగాణ ఆత్మగౌరవం విలువ తెల్వనోడు... ముఖ్యమంత్రిగా ఉండటం మన దౌర్భాగ్యమంటూ' విమర్శించారు. అసలు 'గోల్ మాల్ గుజరాత్ మోడల్'కు.. 'గోల్డెన్ తెలంగాణ మోడల్'తో పోలికెక్కడిదని ప్రశ్నించారు. ఘనమైన 'గంగా జమునా తెహజీబ్ మోడల్' కన్నా.. మతం పేరిట చిచ్చు పెట్టే 'గోద్రా అల్లర్ల మోడల్' నీకు నచ్చిందా..? అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. నిన్నటి దాకా.. గుజరాత్ మోడల్‌పై.. నిప్పులు చెరిగిన రేవంత్ రెడ్డి... ప్రధాని పక్కన సీటు ఇవ్వగానే గొప్పలు చెప్పడమా... ఇదేం నీతి... ఇదేం రీతి? అని దుయ్యబట్టారు. 'తెలంగాణ మోడల్ అంటే.. "సమున్నత సంక్షేమ నమూనా"... "సమగ్ర అభివృద్ధికి చిరునామా", అనేక రాష్ట్రాలు మెచ్చిన మోడల్... యావత్ దేశానికే నచ్చిన మోడల్, బుడిబుడి అడుగుల వయసులో... బుల్లెటు వేగంతో దూసుకెళ్లిన సమగ్ర, సమ్మిళిత, సమీకృత మోడల్...' అని పేర్కొన్నారు. దేశం మెచ్చిన ఈ తెలంగాణ నమూనాను... నమో ముందు కించపరుస్తావా..? అని ప్రశ్నించారు. నమ్మి ఓటేసిన తెలంగాణపై ఎందుకీ నయవంచన? అని నిలదీశారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని మోదీ కాళ్ల దగ్గర తాకట్టు పెడతావా..?? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు తెలంగాణ 'ఉద్యమకారులపై రైఫిల్ ఎత్తావ్..'... నేడు 'తెలంగాణ ఆత్మగౌరవంపై దెబ్బ కొట్టావ్..' అని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. ఇక నిన్ను చరిత్ర క్షమించదని పేర్కొన్నారు. నా తెలంగాణ దేనినైనా సహిస్తుంది కానీ.. ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే మాత్రం ఊరుకోదని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఆత్మగౌరవ పతాకాన్ని ఆకాశమంత ఎత్తుకు ఎత్తింది.. బీఆర్ఎస్... కానీ.. నేడు పాతాళంలో పాతిపెట్టేస్తోంది.. కాంగ్రెస్ అన్నారు.

# రాష్ట్రం కోసం సీఎం రేవంత్ రెడ్డి... ప్రధాని మోదీని కలిస్తే తప్పేమిటి?

## : బండి సంజయ్

**మార్చి6 (జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ రాష్ట్రం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... ప్రధాని నరేంద్ర మోదీని కలిస్తే తప్పేమిటని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ప్రశ్నించారు. కరీంనగర్ లోక్ సభ పరిధిలోని కేశవపట్నంలో ఆయన ప్రజాహిత యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మంచి సంబంధాలు ఉండాలన్నారు. భవిష్యత్తులోను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇదే పంథాను కొనసాగించాలని సూచించారు. అదే సమయంలో కాంగ్రెస్, బీజేపీ పొత్తు వార్తలపై స్పందించారు. పొత్తు ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.



### కల్లు తాగిన బండి సంజయ్

తన ప్రజాహిత యాత్రలో ఓ గ్రామంలో ఓ గౌడన్న కల్లు పోస్తే బండి సంజయ్ తాగారు. ఆ గౌడన్నను ఆప్యాయంగా పలకరించారు. ఇందుకు సంబంధించిన వీడియోను బండి సంజయ్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. 'కల్లు పోసిన మీ ఆప్యాయత... కళ్ల నిండా పొంగిన ప్రేమ... జీవితమంతా మరువలేనిది... గౌడన్నల గుండెలో నాకున్న స్థానం కాపాడుకుంటా... కడదాకా కృతజ్ఞతతో ఉంటా...' అని ట్వీట్ చేశారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**: సైబర్ సెక్యూరిటీ డి.ఎస్.పి శ్రీనివాసరావు**






సూర్యాపేట **మార్చి6 (జర్నలిస్ట్ వార్త):** సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూర్యాపేట జిల్లా సైబర్ సెక్యూరిటీ డి.ఎస్.పి శ్రీనివాసరావు అన్నారు. జిల్లా ఎస్పీ శ్రీ.రాహుల్ హెగ్డే ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా కేంద్రంలో గల ఎస్.వి డిగ్రీ కళాశాల లో నిర్వహించిన "సైబర్ జాగ్రోక్త దివాస్" కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థి దశలోనే విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సైబర్ క్రైమ్ పై ఏర్పాటు చేసిన ఈ సదస్సు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. సైబర్ నేరాలకు గురి కాకుండా ముందుగానే గుర్తించాలని, మొబైల్ ఫోన్కు - ఈమెయిల్ కు వచ్చే మెసేజ్ ల పట్ల, ఏదయినా సోషల్ మీడియాకు సమాచారానికైనా స్పందించకుండా అప్రమంతంగా ఉండాలన్నారు. మొబైల్ ఫోన్లకు క్రెడిట్ కార్డ్ ల పరిమితి పెంచుతామని వచ్చే సందేశాలకు ఎవరు నమ్మి స్పందించవద్దన్నారు. వివిధ కంపెనీల నుంచి క్రెడిట్ కార్డ్ పొందేందుకు అర్హత సాధించినట్లు వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. క్రెడిట్ లేదా డెబిట్ కార్డులను స్వైపింగ్ చేసే సమయంలో పిన్ నెంబర్ను ఎవరికి తెలపకూడదని స్వయంగా వారే నమోదు చేసుకోవాలన్నారు. తమ క్రెడిట్/డెబిట్ కార్డులను అపరిచిత వ్యక్తులకు,సొంత వారికి సైతం ఇవ్వకూడదన్నారు. కొన్ని రకాల టార్గెట్ టాస్కులతో ఫోన్లకు చేస్తూ సైబర్ నేరగాళ్లు మెసేజ్ లను చేస్తున్నారు. నాకు అనే విషయాలను తెలుసుకునే ప్రయత్నం చేయకూడదని పేర్కొన్నారు. ముఖ్యంగా ఇన్స్టాగ్రామ్ ఖాతాలో ఫాలో అవుతూ వాటి స్క్రీన్ షాట్లను పంపి నగదు అందజేస్తామని వచ్చే పోస్టులు అవాస్తవ సందేశాలను నమ్మకూడదన్నారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రతి పోస్టులపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా ఆన్లైన్ పేమెంట్ సమయంలో క్యూఆర్ కోడ్లను సరైనదిగా ఉన్నాయో లేవో సరిచేసుకుని నగదు లావాదేవీలు చేసుకోవాలన్నారు. ఏదైనా సందేహాలు ఉంటే కస్టమర్ కేర్ కు సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. వివిధ విభాగాలుగా సైబర్ మోసగాళ్ళు ప్రజలపై గురిపెట్టి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఆన్లైన్లో జరిగే లావాదేవీల పట్ల అప్రమత్తంగా ఉండి,సైబర్ నెరగాలకు మోసాలకు బలికావద్దన్నారు. సైబర్ ఫిర్యాదుకు టోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా పోలీస్ సహాయం కోసం డయల్ 100 కు సమాచారం అందజేయాలన్నారు. అదేవిధంగా ప్రస్తుతం అధిక ప్రాచుర్యంలో ఉన్న కొరియర్ సర్వీసుల పట్ల జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఆన్లైన్లో బుక్ చేసిన వస్తువులు ఉన్నాయో లేదో చూసిన అనంతరమే నగదును కొరియర్ సర్వీస్ ఏజెంట్లకు ఇవ్వాలని, లేని పక్షంలో మోసపోయే అవకాశాలు ఎక్కువ శాతం నమోదు అవుతున్నాయని తెలిపారు.ఆన్లైన్ వ్యాపారం చేసే సమయాల్లో నగదును పెట్టుబడిగా చేస్తున్న సమయంలో జాగ్రత్తలు పాటించాలని, ఆన్లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ తో పాటు కస్టమర్ కేర్ నుంచి తమకు ఫోన్ చేస్తున్నామని వివరాలు అడుగుతే ఇవ్వకూడదని డి.ఎస్.పి సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ లక్ష్మినారాయణ, కళాశాల ప్రినిపాల్ వెంకటేశ్వర్లు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పూర్తయిన మేడారం హుండీ లెక్కింపు...

## రూ.13.25 కోట్ల ఆదాయం

**మార్చి6 (జర్నలిస్ట్ వార్త):**
మేడారం సమ్మక్క సారక్క జాతర హుండీ లెక్కింపు పూర్తయింది. మొత్తం 540 హుండీలను వారం రోజుల పాటు లెక్కించారు. హుండీల ద్వారా రూ.13.25 కోట్ల ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. 2022 మేడారం జాతర కంటే ఈ ఏడాది జాతరకు రూ.1.79 కోట్ల ఆదాయం ఎక్కువగా వచ్చినట్లు తెలిపారు. హన్మకొండలోని టీటీడీ కళ్యాణ మండపంలో ఎనిమిది రోజుల పాటు మేడారం హుండీలను లెక్కించారు.
ఫిబ్రవరి 21వ తేదీ నుంచి 24వ తేదీ వరకు మేడారం జాతర ఘనంగా జరిగింది. జాతర అనంతరం హుండీలను టీటీడీ కళ్యాణ మండపానికి తీసుకువచ్చి ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కట్టుదిట్టమైన భద్రత మధ్య లెక్కించారు. నోట్లు, కాయిన్స్ కలిపి మొత్తం 13 కోట్ల 25 లక్షల 22 వేల 511 రూపాయలు వచ్చాయి. 779 గ్రాముల బంగారం, 55 కిలోల వెండి వచ్చింది. ఈ మొత్తాన్ని బ్యాంకులో జమ చేశారు.

# విద్యుత్ ఉద్యోగులు

## విధి నిర్వహణలో జాగ్రత్త వహించాలి

**సూర్యాపేట డి.ఎస్పి.గొల్లూరి రవి కుమార్**



సూర్యాపేట **మార్చి6 (జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వం 24 గంటల కరెంటు ఇస్తున్నందున విద్యుత్ ఉద్యోగులు అప్రమత్తంగా, జాగ్రత్తగా విధి నిర్వహణలో ఉండాలని, ప్రజలు తెలిపిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూర్యాపేట డి.ఎస్పి గొల్లూరి రవి కుమార్ అన్నారు. సూర్యాపేట జిల్లా విద్యుత్ బి.సి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి, నల్గొండ జిల్లా అధ్యక్షులు మారం శ్రీనివాస్, సూర్యాపేట జిల్లా కార్యవర్గం సూర్యాపేట డి.ఎస్పి రవికుమార్ ని బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన సందర్భంగా డి.ఎస్పి మాట్లాడారు. కరెంట్ ఉద్యోగులు ప్రాణాలకు తెగించి 24 గంటలు డ్యూటీలో ఉంటూ కరెంటు ఇస్తున్నందున తగు జాగ్రత్తలు పాటిస్తూ వినియోగదారులకు కరెంటు పోతే వెంటనే ప్రాబ్లం సాల్వ్ చేసే విధంగా అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రతివారు కూడా సెల్ ఫోన్ వాడటంలో కూడా అప్రమత్తంగా ఉండాలనీ, ఆన్లైన్ మోసాలు చాలా జరుగుతున్నవనీ,వాటికి గురికావద్దని, మోసపూరితమైన కాల్స్ గాని, ఫేస్ బుక్ విషయంలో కూడా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. యువత గంజాయికి అలవాటు పడద్దని, ఇతర దుర అలవాట్లకు దూరంగా ఉండాలని ఆకాంక్షించారు. విద్య తోటే ఏదైనా సాధించగలమని, విద్యతోనే మంచి భవిష్యత్తు ఉన్నదని, ప్రతివారు విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకునే విధంగా విద్యుత్ ఉద్యోగులు తమ తమ పరిధిలో ప్రజలకు తెలియజేపి నిరక్షరాస్యతను పారదోలాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ బి.సి ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు లోడే శ్రీనివాసరావు, సూర్యాపేట డివిజన్ అధ్యక్షుడు వంగర కృష్ణారావు, సూర్యాపేట డివిజన్ కార్యదర్శి మునగాల వెంకటేశ్వర్లు, డివిజన్ ఉపాధ్యక్షుడు టి.పిచ్చయ్య, బెల్లంకొండ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భరత్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి వల్లపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మా ప్రభుత్వం జోలికొస్తే అంతు చూస్తాం

**మార్చి6 (జర్నలిస్ట్ వార్త):**
ఇందిరమ్మ రాజ్యం అధికారంలోకి వస్తే ఆరు నెలలు కూడా ఉండనీయరా? 40 శాతం ఓట్లతో గెలిచిన ప్రభుత్వాన్ని పడగొడతారా? పాలమూరు బిడ్డ రాష్ట్రాన్ని పాలించకూడదా? అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మహబూబ్ నగర్‌లో పాలమూరు ప్రజాదీవెన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తమ ప్రభుత్వాన్ని కూలదోసే దమ్ము ఎవరికీ లేదన్నారు. పదేళ్లు పాలించిన వారు రెండు నెలలకో ప్రభుత్వాన్ని కూలగొడతామని అంటున్నారని మండిపడ్డారు. ఎవరైనా తోక జాడిస్తే కత్తిరించే కత్తెర తన చేతిలోనే ఉందన్నారు. పార్టీ ఫిరాయింపులు, పార్టీలను చీల్చడమే బీఆర్ఎస్ విధానమా? అని మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఘర్షణ వైఖరి మంచిది కాదన్నారు. మన వద్దకు అతిథి వస్తే గౌరవించాల్సిన బాధ్యత ఉంటుందని వ్యాఖ్యానించారు. ప్రధానిని సహకరించమని కోరడంలో తప్పేముందని నిలదీశారు. భవిష్యత్తులో ప్రధాని కనుక సహకరించకపోతే చాకిరేవు పెడతానని హెచ్చరించారు. మోడీతో అయినా... కేడీతో అయినా కొట్లాడుతానన్నారు. మనం ఇచ్చే మర్యాద మన రాష్ట్రానికి మేలు జరగాలని మాత్రమే అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో తెలంగాణను లూటీ చేసిందని ఆరోపించారు. కుర్చీ వేసుకొని



ప్రాజెక్టులు పూర్తి చేస్తానన్న కేసీఆర్ అలా చేయలేదు కానీ మందేసి పామ్ హౌస్‌లో పడుకున్నారని ఆరోపించారు. తనపై అసూయతో విషం కక్కుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌కు ఒంట్లో బాగా లేక అసెంబ్లీకి రాలేదని చెబుతున్నారని... మరి నల్గొండ సభకు ఎలా వెళ్లారు? అని ప్రశ్నించారు. మూడు నెలల పాలనలోనే 30వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. లోక్ సభ ఎన్నికల్లో 14 సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ జిల్లా నుంచి రెండు సీట్లలో కాంగ్రెసే గెలవాలన్నారు. తమ 90 రోజుల పాలనకు లోక్ సభ ఎన్నికల ఫలితాలు రెఫరెండమన్నారు.
మా ప్రభుత్వం మీదకు ఎవరైనా వస్తే తొక్కుకుంటూ వెళ్లి బొంద పెడతామని హెచ్చరించారు. 2024 నుంచి 2034 వరకు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు పూర్తి సంతృప్తిగా ఉన్నారన్నారు. బీఆర్ఎస్ అంటే బిల్లా రంగా సమితి అని ఎద్దేవా చేశారు. గద్వాలకు నీళ్లు తెస్తానన్న కేసీఆర్ ఎందుకు తీసుకు రాలేదో చెప్పాలన్నారు. పాలమూరుకు ఒక్క పరిశ్రమ అయినా తెచ్చారా? అని ప్రశ్నించారు. ఈ నెల 11న ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభిస్తామని చెప్పారు.బీఆర్ఎస్‌తో కలిసి వెళతామని చెప్పిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీరును రేవంత్ రెడ్డి తప్పుబట్టారు. తన పూర్వీకులు రాజకీయ నాయకులు, సీఎంలు కాలేదని కేటీఆర్‌ను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. తండ్రి పేరు చెప్పుకొని రాజకీయాలు చేయడం లేదన్నారు. ఇక్కడ కేసీఆర్, అక్కడ మోదీ పదేళ్లు అధికారంలో ఉన్నారని... ఇక కాంగ్రెస్ కూడా పదేళ్లు అధికారంలో ఉండి తీరాలన్నారు.

# ఈ దూర ప్రాంతాలకు వెళ్లే వారికి

## టీఎస్ఆర్టీసీ గుడ్ న్యూస్

**మార్చి6 (జర్నలిస్ట్ వార్త):**
దూర ప్రాంతాలకు వెళ్లే వారికి టీఎస్ఆర్టీసీ గుడ్ న్యూస్ చెప్పింది. పలు స్లీపర్ బస్సులలో 10 శాతం రాయితీని ప్రకటించింది. లహరి ఏసీ స్లీపర్, ఏసీ స్లీపర్ కమ్ సీటర్ బస్సులలో బెర్తులపై 10 శాతం రాయితీ ఇస్తున్నట్లు వెల్లడించింది. ఈ సర్వీసులు తిరిగే అన్ని మార్గాలలోనూ రాయితీ వర్తిస్తుందని టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఎక్స్ వేదికగా తెలిపారు. అయితే ఇది పరిమిత కాల రాయితీ మాత్రమే. ఏప్రిల్ 30వ తేదీ వరకు మాత్రమే డిస్కౌంట్ వర్తిస్తుంది.లహరి ఏసీ స్లీపర్ బస్సులు హైదరాబాద్ నుంచి తిరుపతి, విశాఖపట్నం, చెన్నై, బెంగళూరు రూట్లలో నడుస్తున్నాయి. లహరి ఏసీ స్లీపర్ కమ్ సీటర్ సర్వీసులు ఆదిలాబాద్, అసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ మార్గాలతో పాటు గోదావరిఖని - బెంగళూరు, కరీంనగర్ - బెంగళూరు, నిజామాబాద్ - తిరుపతి, నిజామాబాద్ - బెంగళూరు, వరంగల్ - బెంగళూరు మార్గాల్లో నడుస్తున్నాయి.

# వైట్ పేపర్, బ్లాక్ పేపర్ అంటూ సీఎం రేవంత్ రెడ్డి

# ప్రధాని మోదీకి లవ్ లెటర్ రాశారు: హరీశ్ రావు వ్యంగ్యం

**రేవంత్ రెడ్డి ప్రజలనే కాదు... కాంగ్రెస్ పార్టీని కూడా మోసం చేస్తున్నారని వ్యాఖ్య**

**రాహుల్ గాంధీ ప్రధాని అవుతారనే ధైర్యం ఉన్నప్పుడు మోదీ సహకారం ఎందుకు కోరుతున్నారో చెప్పాలని నిలదీత**

**100 రోజుల పాలనలో ఏముందని రేవంత్ రెడ్డి పాలనను చూసి ఓటేయాలని అడుగుతున్నారని ప్రశ్న**

**మార్చి6 (జర్నలిస్ట్ వార్త):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైట్ పేపర్, బ్లాక్ పేపర్ అంటూ ప్రధాని నరేంద్ర మోదీకి లవ్ లెటర్ రాశారని బీఆర్ఎస్ సీనియర్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రజలనే కాదు... కాంగ్రెస్ పార్టీని కూడా మోసం చేస్తున్నారని అన్నారు. మోదీయే మరోసారి ప్రధాని అవుతారన్నట్లు ముఖ్యమంత్రి మాట్లాడారని... తద్వారా కాంగ్రెస్ గెలవదని చెప్పకనే చెప్పారన్నారు. గుజరాత్ మోడల్ నిరంకుశమని రాహుల్ గాంధీ అన్న విషయం గుర్తుకు లేదా? అని ప్రశ్నించారు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం గుజరాత్ మోడల్ కావాలంటున్నారని.. గుజరాత్ మోడల్ ఫెయిల్ అంటూనే అదే మోడల్ కావాలంటున్నారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ ప్రధాని అవుతారనే ధైర్యం ఉన్నప్పుడు మోదీ సహకారం ఎందుకు కోరుతున్నారో చెప్పాలన్నారు. బీజేపీ తమ పార్టీ ఎంపీలను లాక్కుంటోందని ధ్వజమెత్తారు.

బుధవారం ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. 100 రోజుల పాలనలో ఏముందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ పాలనను చూసి ఓటు వేయాలని అడుగుతున్నారో చెప్పాలన్నారు. ప్రజాపాలనలో పెన్నులు గన్నులయ్యాయని... తాము అధికారంలో ఉన్న సమయంలో ఉన్నప్పుడు పరిస్థితి ఇలా ఉండేదా? అని ప్రశ్నించారు. జర్నలిస్టులు సచివాలయంలో అన్ని ఫ్లోర్లు స్వేచ్ఛగా



తిరిగేవారని.. కానీ ఇప్పుడు సచివాలయంలో విలేకరులకు ఎందుకు స్వేచ్ఛ లేదని ప్రశ్నించారు. నిధుల దుర్వినియోగమని చెప్పినవారు ఆరుగురిని పీఆర్వోలుగా ఎందుకు పెట్టుకున్నారని నిలదీశారు. 10 రోజుల్లో ఎన్నికల కోడ్ వస్తుందని.. అలాంటప్పుడు మోదీని పొగడటం ఏమిటి? అని నిలదీశారు. మూడు నెలల పాలనలో రేవంత్‌రెడ్డి అటు ప్రజలను... ఇటు కాంగ్రెస్ పార్టీని మోసం చేస్తున్నారన్నారు. డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి... ఈ రోజు వరకు చేయలేదన్నారు. కనీసం బడ్జెట్‌లో కూడా రైతు రుణమాఫీకి నిధులు కేటాయించలేదని విమర్శించారు. రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామన్నారని... ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలన్నారు. వచ్చే యాసంగికైనా బోనస్ ఇవ్వాలన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో కరవు వచ్చిందని వ్యాఖ్యానించారు. ట్యాంకర్ల ద్వారా వరి పంటకు నీళ్లు పోసే పరిస్థితి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో మొత్తం 13 హామీలు ఉన్నాయని.. అవన్నీ అమలయ్యేది ఎప్పుడు? అని ప్రశ్నించారు. మహిళలను మహాలక్ష్మిలను ఎప్పుడు చేస్తారని ప్రశ్నించారు. ఎల్ఆర్ఎస్ ఉచితమని చెప్పి... ఇప్పుడు డబ్బులు వసూలు చేయడం ఏమిటన్నారు. నిరుద్యోగులకు రూ.4వేలు, ఆటో అన్నలకు రూ.12వేలు ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలన్నారు. ఫ్లోర్లలో ఉండే కుటుంబాలకు అన్ని మీటర్లకు ఉచిత విద్యుత్ అమలులో లేదని... అలాంటప్పుడు ఎందుకు ఓటు వేయాలన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలి

## - మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



రాయపర్తి, మార్చి6(జర్నలిస్ట్ వార్త): రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బుధవారం రాయపర్తి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల స్థాయి విస్తృత సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి ఎర్రబెల్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం నుండి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి అత్యధిక మెజార్టీ వచ్చేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని కోరారు. పార్టీ కష్టకాలంలో ఉన్నపుడు పార్టీకోసం పనిచేసిన కార్యకర్తలే నిజమైన కార్యకర్తలు అన్నారు. ఇప్పటికీ ఉన్నంత వరకు బిఆర్ఎస్ పార్టీ పటిష్టంగా ఉందని పేర్కొన్నారు. కార్యకర్తల కష్టసుఖాల్లో అండగా ఉంటానని తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కష్టపడి పనిచేస్తే తమ పార్టీ అభ్యర్థి గెలువడం సులభమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నర్సింహా నాయక్, ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఉపాధ్యక్షులు గబ్బేట బాబు, మాజీ ఎంపీపీ నాగపూరి రాంబాబు, ఎంపీటీసీలు ఐత రాంచందర్, బిల్లా సుభాష్ రెడ్డి, ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి, ఎండి ఉస్మాన్, జాజు నాయక్, సుధాకర్, భద్రు నాయక్, జగన్ నాయక్, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధరణి ఫైళ్లను సమర్థవంతంగా నిర్వహించాలి

## - వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య

వర్ధన్నపేట, మార్చి6(జర్నలిస్ట్ వార్త): ధరణి ఫైళ్లను సమర్థవంతంగా నిర్వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం వరంగల్ జిల్లా పరిధిలోని వర్ధన్నపేట తహశీల్దార్ కార్యాలయంలో ధరణి ఫైళ్ళ పరిష్కరణ కోసం కొనసాగుతున్న ప్రత్యేక డ్రైవ్ ను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి, సమర్థవంతమైన నిర్వహణకు తగు సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధరణి పెండింగ్ ఫైళ్ళ క్లియరెన్స్ ప్రతిష్టాత్మకంగా తీసుకొని వాటి పరిష్కారం కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి



పెండింగ్ లో ఉన్న ధరణి ఫైళ్లను ఈ నెల 1 వ తేది నుండి 9వ తేదీ లోగా పరిశీలన చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రస్తుతం ధరణి పోర్టల్ లో ఉన్న 35 రకాల మాడ్యూల్స్ లో తహసిల్దార్ వివిధ స్థాయిల్లో వర్గీకరణ చేసి పరిష్కరించాల్సి ఉంటుందని తెలిపారు. కలెక్టర్ పెండింగ్ లో ఉన్న ఫైళ్ళ పరిష్కారానికి సంబంధించిన కొనసాగుతున్న ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కొనసాగుతున్న నిర్వహణ తీరుపై వివరణ కోరుతూ ఫైళ్ళ పరిష్కారానికి మండలంలో ఏర్పాటు చేసిన బృందాలు, ఇప్పటివరకు పరిష్కరించిన ఫైళ్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రతి రైతుకు సంబంధించిన భూమిని క్షేత్ర స్థాయిలో పరిశీలించడం, సంబంధిత రికార్డ్ ను తనిఖీ చేసి తగు చర్యలు తీసుకోవాలి, అర్హులైన ఏ రైతు దరఖాస్తు తిరస్కరణకు గురికాకుండా ఖచ్చితంగా పరిష్కరించబడాలని అధికారులకు కలెక్టర్ సూచనలు చేశారు. వారి వెంట తహశీల్దార్ విజయ్, నాయబ్ తహశీల్దార్ హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.


# కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

## - పార్టీలోకి ఆహ్వానించిన ఝాన్సీరెడ్డి



రాయపర్తి, మార్చి6(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండల పరిధిలో టిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి అధ్యక్షతన బుధవారం పార్టీలో చేరారు. మండలంలోని పానిష్ తండాకు చెందిన బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు భిక్షపతి, మాజీ వార్డు సభ్యులు రవి, బగ్య, సీనియర్ నాయకులు బిచ్య, వేణు, రాంచంద్రు, మైబు, సురేందర్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన వారిని ఝాన్సీ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై వివిధ పార్టీల నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. కొత్త పాత అని తేడా లేకుండా అందరిని కాపాడుకుంటామని వారు హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికలో పార్టీకోసం కష్టపడి పని చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో అందరికి సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు, పాలకుర్తి పట్టణ అధ్యక్షులు కమ్మగాని నాగయ్య, కార్యదర్శి వెంకన్న, పెనుగొండ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



రాయపర్తి, మార్చి6(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని బుధవారం వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం శ్రీనివాస్, ఆర్ ఐ చంద్ర మోహన్, కళాశాల ప్రిన్సిపల్ ఉమామహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట కౌన్సిల్ సాధారణ సమావేశం

## - హాజరైన వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు



వర్ధన్నపేట, మార్చి6(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయంలో బుధవారం కౌన్సిల్ సాధారణ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలం మంచి నీటి సరఫరా, శానిటేషన్ పనులపై ఎప్పటి కప్పుడు పనులు పూర్తి చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ, కమీషనర్ ఇ. జోనా, వార్డు కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన సేవా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**వర్ధన్నపేట, మార్చి6(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సందర్శించారు. ప్రజాపాలన 6 గ్యారంటీల దరకాస్తులలో తప్పుల సవరణ, దరఖాస్తుల స్వీకరణ ఆన్లైన్ విధానాన్ని పరిశీలించారు. నమోదు చేసే విధానం సమర్ధవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. వారి వెంట ఎంపీఓ ధనలక్ష్మి, జెడ్పిటిసి మార్గం బిక్షపతి, ఎంపిపి అప్పారావు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీతో పొత్తు ఎఫెక్ట్... సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నేత కోనేరు కోనప్ప



**మార్చి6 (జర్నలిస్ట్ వార్త):**
బీఆర్ఎస్ నేత, సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప బుధవారం మధ్యాహ్నం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. లోక్ సభ ఎన్నికలకు ముందు పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆ పార్టీని వీడుతున్నారు. తాజాగా కోనేరు కోనప్ప సీఎం రేవంత్ రెడ్డిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది.రానున్న లోక్ సభ ఎన్నికల కోసం బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తు పెట్టుకున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో సిర్పూర్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా కోనేరు కోనప్ప పోటీ చేయగా, బీఎస్పీ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోటీ చేశారు. వీరిద్దరిపై బీజేపీ అభ్యర్థి పాల్వాయి హరీశ్ బాబు విజయం సాధించారు. తనపై పోటీ చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో... అదీ తనకు మాటమాత్రమైనా చెప్పకుండా పొత్తు పెట్టుకోవడం కోనేరు కోనప్ప ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఆయన బీఆర్ఎస్‌ను వీడాలని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. ఇదే సమయంలో ఆయన సీఎంను కలవడం గమనార్హం. మరో వారం పది రోజుల్లో ఆయన కాంగ్రెస్ జెండా కప్పుకోనున్నారని అంటున్నారు

# శివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవములు ప్రారంభం



**ఐనవోలు, మార్చి6(జర్నలిస్ట్ వార్త):** ఐనవోలు మండలంలోని మల్లికార్జున స్వామి దేవాలయంలో శివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనాయి.బుధవారం ఆలయ అర్చకులు తెలిపిన వివరాల ప్రకారం 6వ, తేదిన మొదలుకుని 10 తేదీ వరకు పాంచాహ్నిక దీక్షతో త్రికుండాత్మకంగా శ్రీభ్రమరాంబికా మల్లికార్జునస్వామి వారి కళ్యాణ బ్రహ్మోత్సవములు శైవాగమోక్తంగా అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. సూర్యప్రభ వాహన సేవ, యాగశాల ప్రవేశం, విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనము, ఋత్విక్కరణ, దీక్షాధారణ, అఖండదీపస్థాపన, అగ్నిమదన-అగ్ని ప్రతిష్టాపన, ధ్వజారోహణ బలిహరణ వంటి పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉప ప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్, వేదపండితులు గట్టు పురుషోత్తం శర్మ, విక్రాంత్ వినాయక్ జ్యోషీ, ప్రత్యేక వేదపండితులు శ్రీకాంత్ శర్మ, అర్చక సిబ్బంది ఉన్నట్లు దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు.

# నాపై తప్పుడు ప్రచారం

## హైకోర్టులో తెలంగాణ మాజీ స్పెషల్ సిఎస్ రజత్ కుమార్ పిటిషన్

**మార్చి6 (జర్నలిస్ట్ వార్త):**




హైదరాబాద్ : తనపై సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని తొలగించేలా ఆదేశించాలంటూ తెలంగాణ మాజీ స్పెషల్ సిఎస్ రజత్ కుమార్ కోర్టుకెక్కారు. ఎలాంటి ఆధారాలు లేకుండా తనపై అవినీతి ఆరోపణలు చేస్తున్నారని, తన బిడ్డ పెండ్లి ఖర్చుపై తప్పుడు ప్రచారం జరుగుతోందని కోర్టుకు వెల్లడించారు. ఈమేరకు తెలంగాణ హైకోర్టులో రజత్ కుమార్ ఓ పిటిషన్ దాఖలు చేశారు. ఈ ప్రచారాన్ని వెంటనే ఆపేయాలని, ఇప్పటికే ఉన్న కథనాలను తొలగించాలని ఆదేశించాలని పిటిషన్‌లో కోరారు. కేంద్ర ఐటీ శాఖ, గూగుల్, యూట్యూబ్ లను ప్రతివాదులుగా చేర్చారు. తనపై వచ్చిన ఆరోపణల విషయంలో గతంలో తెలంగాణ ప్రభుత్వం విచారణ జరిపించిందని, తాను ఏ తప్పూ చేయలేదని తేలడంతో క్లీన్ చిట్ ఇచ్చిందని వివరించారు. దీనికి సంబంధించిన రిపోర్టు కాపీని కోర్టుకు సబ్మిట్ చేశారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో తనపై తప్పుడు ప్రచారం జరగకుండా ఆదేశాలు ఇవ్వాలని రజత్ కుమార్ కోరారు. ఈ పిటిషన్‌ను జస్టిస్ సూరేపల్లి నందా విచారించారు.

# ఘోర రోడ్డు ప్రమాదం.. ఐదుగురు హైదరాబాద్ వాసుల మృతి

**మార్చి6 (జర్నలిస్ట్ వార్త):** రోడ్డు ప్రమాదాలు బెంబేలెత్తిస్తున్న వేళ మరో ఘోర ప్రమాదం జరిగింది. హైవేపై నెమ్మదిగా వెళ్తున్న లారీని ఓ కారు బలంగా ఢీకొట్టింది. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల వద్ద జరిగిన ఈ ప్రమాదంలో ఐదుగురు వ్యక్తులు మృత్యువాతపడ్డారు. తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. మృతులందరూ హైదరాబాద్ వాసులేనని గుర్తించారు. కారులో ప్రయాణించిన అందరూ చనిపోయారు. మృతులంతా ఒకే కుటుంబానికి చెందినవారు. వీరిలో నూతన దంపతులు కూడా ఉన్నారని పోలీసులు వెల్లడించారు.
మృతులంతా సికింద్రాబాద్‌లోని వెస్ట్ వెంకటాపురం ప్రాంతానికి చెందినవారని పోలీసులు వెల్లడించారు. కుటుంబ పెద్ద రవీందర్‌తో పాటు అతడి భార్య లక్ష్మి, కుమారుడు బాల కిరణ్, కోడలు కావ్య, మరో కుమారుడు ఉదయ్‌కిరణ్ అక్కడికక్కడే మృతి చెందారని వెల్లడించారు. కాగా ఫిబ్రవరి 29న బాల కిరణ్, కావ్యలకు వివాహం జరిగింది.

# 'గ్లకోమా' అంధులకు మళ్లీ చూపు

**మార్చి6 (జర్నలిస్ట్ వార్త):**
సర్వేంద్రియాల్లో నయనం ప్రధానం అన్నది మనకు తెలిసిందే. కంటిచూపు లేకుంటే బ్రతుకే అంధకారం. కంటిచూపు సమస్యలు తలెత్తితే వెంటనే వైద్యులను సంప్రదించి తగిన చికిత్స తీసుకోవడం అవసరం. ఈ విషయంలో ఏమాత్రం అశ్రద్ధ చేసినా తీవ్రసమస్యలు ఎదురవుతాయి.దేశంలో శాశ్వత అంధత్వానికి దారి తీసే ప్రధాన కారణాల్లో గ్లకోమా ఒకటి. గ్లకోమా అనేది కంటి ఆప్టిక్ నరాలు (దృశ్యకణాలు) దెబ్బతినే దుస్థితి. దృశ్య సందేశాలను మెదడుకు తీసుకెళ్లే ఒక మిలియన్ కంటే ఎక్కువ నరాలతో కూడిన వ్యవస్థ ఆప్టిక్ నరాలతో ముడిపడి ఉంది.జన్యుపరమైన లోపాల వల్ల కూడా గ్లకోమా దాపురిస్తుందని వైద్యులు చెబుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 4.5 మిలియన్ల మంది గ్లకోమా కారణం గానే అంధత్వానికి గురవుతున్నారని నివేదికలు చెబుతున్నాయి. ఈ గ్లకోమా కారక అంధత్వాన్ని నివారించి మళ్లీ చూపు తెప్పించడానికి విస్తృతంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా అమెరికా లోని కాలిఫోర్నియా, పారిస్‌ల్లో సాగుతున్న పరిశోధనల్లో కొంతమేర సత్ఫలితాలు కనిపిస్తున్నాయి.



భారత దేశంలో గ్లకోమాతో బాధపడుతున్న 12 మిలియన్ మందిలో 1.2 మిలియన్ మంది ఇప్పటికే గ్లకోమా వల్ల అంధత్వంతో అలమటిస్తున్నారు. దేశంలో కానీ, ప్రపంచం మొత్తం మీద కానీ, అంధత్వం దాపురించడానికి రెండో కారణం గ్లకోమాయే అవుతోంది. ఎవరైతే 40 ఏళ్లు దాటి వంశపారంపర్యం గా వచ్చే థైరాయిడ్, రక్తపోటు, మధుమేహం తదితర రుగ్మతలు ఉన్నట్టయితే గ్లకోమాకు దారితీసే ప్రమాదం ఉంటుంది. గ్లకోమా ప్రారంభంలో ఎలాంటి లక్షణాలు కనిపించవు. వ్యాధి తీవ్రదశకు చేరిన తరువాతనే లక్షణాలు బయటపడతాయి.

శరీరానికి రక్తం ద్వారా పోషకాలు అందినట్టే కనుగుడ్డుకి ఆక్వియెస్ హ్యూమరీ ద్రవం ద్వారా పోషకాలు అందుతుంటాయి. పల్చగా, నీళ్లను పోలిఉండే ఈ ద్రవం కంట్లోకి వెళ్లి తిరిగి రక్తంలో కలిసిపోతుంది. ఈ ద్రవం పయనించే మార్గాన్ని యాంగిల్ అంటారు. ఈ మార్గంలో అడ్డంకులు ఏర్పడి ద్రవం కంట్లోనే నిల్చిపోతే కనుగుడ్డుపై ఒత్తిడి పెరిగి, కంటిచూపుకు తోడ్పడే ఆప్టిక్ నెర్వ్ దెబ్బతింటుంది. మనం చూసే దృశ్యాల సంకేతాలను మెదడుకు పంపించేది ఆప్టిక్ నెర్వే. జన్యుపరమైన లోపాలతో దీర్ఘకాలిక క్రియాశీలక ఆప్టిక్ న్యూరోపతి అనే రుగ్మతగా మారి అంధత్వానికి దారి తీస్తుంది.

అయితే ఈ వ్యాధి గురించి చాలా మందికి సరైన అవగాహన ఉండడం లేదు.అందుకనే ప్రపంచ స్థాయిలో గ్లకోమా అవగాహన వారోత్సవాలు ఏటా మార్చి 12 నుండి 18 వరకు నిర్వహించడం పరిపాటిగా వస్తోంది. మన దేశంలో దాదాపు 13 మిలియన్ మంది గ్లకోమాతో బాధపడుతున్నప్పటికీ, గ్లకోమా అంటే ఏమిటో తెలిసిన వారి సంఖ్య అత్యంత స్వల్పంగా ఉంటోంది. గ్లకోమాలో రెండు ప్రధాన రకాలు ఉన్నాయి. ఒకటి ఓపెన్ యాంగిల్ గ్లకోమా, రెండోది క్లోజ్ యాంగిల్ గ్లకోమా. ఓపెన్ యాంగిల్ గ్లకోమా అత్యంత సాధారణ రూపం. ఇది అన్ని గ్లకోమా కేసుల్లో కనీసం 90% వరకు ఉంటుంది. ఇది చాలా నెమ్మదిగా పెరుగుతుంది. ఈ వ్యాధి గర్భస్థ శిశువు మొదలుకొని వృద్ధుల వరకు పీడిస్తుంది. ఒక కంట్లో లేదా ఒకేసారి రెండు కళ్లల్లోనూ గ్లకోమా రావచ్చు. ప్రస్తుతం గ్లకోమా ముందస్తు రోగ నిర్ధారణ, చికిత్స మరింత దృష్టిని కోల్పోకుండా నిరోధించడానికి మందులు, శస్త్రచికిత్సలు లేదా లేజర్ చికిత్సతో సాధ్యమవుతుంది.

గ్లకోమా వల్ల చూపు కోల్పోయే ఈ పరిస్థితికి మధుమేహం కూడా ఒక కారణంగా పరిశోధకులు ఇటీవల కనుగొన్నారు. మన కళ్ల వెనకాల రెటీనాలో సున్నితమైన దృశ్యనాడులు (ఆప్టిక్ నెర్వ్) ఉంటాయి. వీటిలోని 'రెటినల్ గాంగ్లియన్ ' అనే ప్రత్యేక కణాలే మనం చూసే దృశ్యాలని మెదడుకు చేరవేస్తాయి. మధుమేహం కారణంగా రక్తంలో నిండిపోయిన చక్కెర్లు ఈ రెటినల్ గాంగ్లియన్ అనే ప్రత్యేక కణాలని చంపేస్తాయని, దాంతో చూపుపోతుందని వైద్యనిపుణులు వివరిస్తున్నారు. దెబ్బతిన్న ఆ రెటినల్ గాంగ్లియన్ కణాల స్థానంలో కొత్తవాటిని సృష్టించగలిగితే అంధులకు మళ్లీ చూపు తెప్పించవచ్చని పరిశోధకులు ప్రయోగాత్మకంగా తెలుసుకున్నారు.

ఈ దిశగా ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో పరిశోధనలు సాగుతున్నా%ూ% దానికి సంబంధించి ఇటీవల ఓ కీలకమైన ముందడుగు పడింది. అమెరికాలో కాలిఫోర్నియాలోని 'చిల్డ్రన్ హాస్పిటల్ లాస్ ఏంజిలస్'కి చెందిన భారతీయ మూలాలున్న పరిశోధకులు బిరాజ్ మహతో ఈ విషయంలో సాధించగలిగారు. ఇందుకోసం ఎనిమిది రసాయనాలతో కూడిన ప్రత్యేక ద్రవ్య మిశ్రమాన్ని రూపొందించారు కూడా. ఆ మిశ్రమంలో కంట్లో ఉండే మ్యూలర్ గ్లియా అనే మామూలు కణాలని ఉంచారు. రెండు వారాల తరువాత ఆ మామూలు కణాలే ప్రత్యేక రెటినల్ గాంగ్లియన్ కణాలుగా ఎదిగాయని ప్రయోగం ద్వారా తెలుసుకున్నారు. ఇలా పెరిగిన కణాలని దృశ్యనాడులు దెబ్బతిన్న ఎలుకల కళ్లలో ఉంచి పరీక్షిస్తే 45 రోజుల్లో వాటికి చూపు తిరిగొచ్చినట్టు నిర్ధారణ అయింది.ఇక ఈ పరీక్ష మానవుల్లోనూ విజయం సాధిస్తే గ్లకోమా కారక అంధత్వాన్ని పూర్తిగా అరికట్టవచ్చని వైద్య నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. చెబుతున్నారు.

## చంద్రబాబుతో పవన్ భేటీ

# హస్తినకు వెళ్లాలని నిర్ణయం ..

**రెండో జాబితాపై కసరత్తు**
**బీజేపీతో పొత్తుపై సుదీర్ఘ చర్చలు**
**రెండు మూడు రోజుల్లో ఢిల్లీకి పయనం**
**ఇప్పటికే ఢిల్లీకి చేని బీజేపీ**
**ఏపీ చీఫ్ పురందేశ్వరీ**
**ఏపీలో పొత్తులపై నివేదిక..**
**పార్టీ పెద్దలకు అందజేత**



**మార్చి6 (జర్నలిస్ట్ వార్త):**
టీడీపీ అధినేత చంద్రబాబుతో జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ బుధవారం భేటీ అయ్యారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసానికి వెళ్లిన పవన్‌కు చంద్రబాబు సాదరపూర్వక స్వాగతం పలికారు.. అనంతరం వీరిద్దరు మలివిడత అభ్యర్థుల ఎంపిక సహా.. వివిధ అంశాలపై దాదాపు గంటన్నర పాటు చర్చించారు. భవిష్యత్‌లో ఉమ్మడిగా నిర్వహించబోయే సభలలో ప్రతిపాదనలు ఒకరికొకరు అందించుకున్నారు.
ఇదిలా ఉంటే బీజేపీతో పొత్తు విషయంలో ఇక ఫైనల్ చేయాలని ఇద్దరు నేతలు నిర్ణయించుకున్నారు. దీంతో రానున్న రెండు, మూడు రోజల్లో చంద్రబాబు, పవన్ కలిసి ఢిల్లీ వెళ్లే అవకాశముంది. ఈ నేపథ్యంలో అక్కడి పరిణామాలపై నేతలిద్దరూ చర్చించినట్టు తెలుస్తోంది. కాగా, బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆకస్మికంగా గత రాత్రి ఢిల్లీ వెళ్లారు. బుధవారం నంద్యాలలో ఆమె పర్యటన ఉండగా పార్టీ అధిష్టానం నుంచి ఫోన్ రావడంతో ఆ టూర్‌ను క్యాన్సి ల్ చేసుకుని ఢిల్లీ వెళ్లినట్టు సమాచారం. పొత్తులపై బీజేపీ హైకమాండ్‌తో చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇటీవల పొత్తులపై పార్టీలోని నేతల నుంచి పురందేశ్వరీ అభిప్రాయాలను సేకరించారు. ఆ నివేదికతో హస్తినకు వెళ్లినట్లు సమాచారం. నేడు బీజేపీ అధిష్టానంతో జరిపే చర్చలలో పొత్తుపై క్లారిటీ రావచ్చని ఢిల్లీ వర్గాల నుంచి టాక్ వినిపిస్తోంది.

## పేదలకు ఇళ్లు కట్టించిన ప్రధాని మోదీకి సొంతిల్లే లేదు : బీజేపీ ఎంపీ లక్ష్మణ్

**మార్చి6 (జర్నలిస్ట్ వార్త):**




దేశంలో పేదలకు కోట్లాది ఇళ్లు కట్టించిన ప్రధాని నరేంద్ర మోదీకి సొంతిల్లే లేదని బీజేపీ ఎంపీ డాక్టర్ కే లక్ష్మణ్ అన్నారు. బుధవారం బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... దేశ ప్రజలే మోదీ కుటుంబ సభ్యులన్నారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఘనత మోదీదే అన్నారు. మాజీ సీఎం కేసీఆర్.. కొడుకునో, కూతురునో సీఎంగా చేయడానికి పని చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని విమర్శించారు. మహిళలకు నెలకు రూ.2500 ఎప్పుడు ఇస్తారు? అని ప్రశ్నించారు. రూ.500కే సిలిండర్ ఇస్తామని చెప్పి... ఇప్పుడు కొర్రీలు పెడుతున్నారన్నారు.
200 యూనిట్ల విద్యుత్ బిల్లు ఉచితంపై మాట తప్పారన్నారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లుగా రైతు భరోసా కింద రూ.15వేలు, రైతు కూలీలకు రూ.12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఈ హామీలు ఉంటాయనే నమ్మకం లేదన్నారు. రైతు భరోసా డిసెంబర్‌లోనే ఇవ్వాల్సిందని... కానీ ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు.
బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు లోక్ సభ ఎన్నికల్లో కలిసే పని చేస్తున్నాయని వ్యాఖ్యానించారు. గడీలు బద్దలు కొట్టాలని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేతలు... ఇప్పుడు అదే గడీల్లో తల దాచుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఈ నెల 12న తెలంగాణకు కేంద్రమంత్రి అమిత్ షా వస్తున్నారని... పోలింగ్ బూత్‌స్థాయి నేతల సమావేశంలో పాల్గొంటారని చెప్పారు.

# మీకు నచ్చిన క్రెడిట్ కార్డు..

## ఆర్‌బిఐ కొత్త మార్గదర్శకాలు

**మార్చి6 (జర్నలిస్ట్ వార్త):**
న్యూఢిల్లీ : క్రెడిట్ కార్డు నెట్‌వర్క్‌లను ఎంపిక చేసుకునే విధానంలో ఆర్‌బిఐ (భారతీయ రిజర్వు బ్యాంక్) కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. ఇకపై క్రెడిట్ కార్డ్ తీసుకోవాలనుకునే వినియోగదారులకు నచ్చిన కార్డ్ నెట్‌వర్క్‌ని ఎంచుకునే సౌలభ్యం లభిస్తుంది. క్రెడిట్ కార్డ్ నెట్‌వర్క్‌లు, కార్డ్ జారీ చేసే బ్యాంకులు, ఎన్‌బిఎఫ్‌సిలకు ఆర్‌బిఐ కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. దీని ప్రకారం, ఇప్పుడు కార్డ్ జారీ చేసేవారు క్రెడిట్ కార్డ్‌లను జారీ చేసేటప్పుడు ఒకటి కంటే ఎక్కువ కార్డ్ నెట్‌వర్క్‌లను ఎంచుకోవడానికి వినియోగదారులకు ఎంపికను ఇవ్వాలి.ఖాతాదారుడికి ఏ నెట్‌వర్క్ క్రెడిట్ కార్డ్ కావాలో బ్యాంకులు అడగాల్సి ఉంటుంది. పాత క్రెడిట్ కార్డ్ వినియోగదారులు కార్డును పునరుద్ధరించేటప్పుడు కార్డ్ నెట్‌వర్క్‌ను మార్చుకునే అవకాశాన్ని పొందుతారు. ప్రతి క్రెడిట్ కార్డ్‌కు చెల్లుబాటు ఉంటుందని, అది ఒకటి, రెండు, మూడు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం ఉండవచ్చు. కార్డ్ గడువు ముగిసిన తర్వాత నెట్‌వర్క్‌ని మార్చుకోవచ్చు. కొత్త మార్గదర్శకాల ప్రకారం, 10 లక్షలు లేదా అంతకంటే తక్కువ కార్డులు జారీ చేసిన సంస్థలకు ఈ నిబంధనలు వర్తించవు. నోటిఫికేషన్ తేదీ నుండి 6 నెలల వరకు ఈ నియమాలు అమలులో ఉంటాయి
.




### క్రెడిట్ కార్డ్ నెట్‌వర్క్ అంటే?

ప్రస్తుతం భారతదేశంలో 5 కార్డ్ నెట్‌వర్క్ కంపెనీలు ఉన్నాయి.- వీసా, మాస్టర్ కార్డ్, రూపే, అమెరికన్ ఎక్స్‌ప్రెస్, డైనర్స్ క్లబ్ వంటి ఐదు నెట్‌వర్క్‌లు అందుబాటులో ఉన్నాయి. ఈ కంపెనీలు వివిధ ఆర్థిక సంస్థలతో ఒప్పందాలను కలిగి ఉన్నాయి. దీని కారణంగా కస్టమర్ తనకు నచ్చిన కార్డ్ నెట్‌వర్క్‌ను ఎంచుకునే అవకాశం లభించదు.

### వినియోగదారులు ఎలా ప్రయోజనమేంటి?

కొన్ని కార్డ్ నెట్‌వర్క్‌లు క్రెడిట్ కార్డ్‌లపై ఇతరుల కంటే ఎక్కువ వార్షిక చార్జీలను వసూలు చేస్తాయి. అందువల్ల ఒక బ్యాంకు మీకు ఒకటి కంటే ఎక్కువ కార్డ్ నెట్‌వర్క్‌ల ఎంపికను ఇవ్వకపోతే ఎక్కువ ఫీజులు ఉన్న నెట్‌వర్క్‌కు చెల్లించవలసి వస్తుంది. ఒకటి కంటే ఎక్కువ కార్డ్ నెట్‌వర్క్‌ల ఎంపికలు ఉంటే మీ అవసరం, దాని ఫీజులు, నెట్‌వర్క్ సౌకర్యాల ఆధారంగా సరైన ఎంపికను చేసుకోగలుగుతారు. ప్రపంచంలో అతిపెద్ద కార్డ్ కంపెనీ వీసా, ఇది 200 కి పైగా దేశాలు, భూభాగాల్లో ఉంది. దీని మార్కెట్ క్యాప్ రూ.489.50 బిలియన్లు అంటే దాదాపు రూ.40 లక్షల కోట్లు ఉంటుంది. వీసా తర్వాత ప్రపంచంలో రెండోది మాస్టర్ కార్డ్, ఇది 150 దేశాలలో ఉంది.

### 'రూపే' స్వదేశీ కార్డ్ నెట్‌వర్క్

రూపే భారతదేశంలో మొట్టమొదటి దేశీయ డెబిట్, క్రెడిట్ కార్డ్ చెల్లింపు నెట్‌వర్క్, ఈ పేరు రూపాయి, చెల్లింపు అనే రెండు పదాలతో రూపొందించబడింది. విదేశీ కార్డ్ నెట్‌వర్క్‌ల గుత్తాధిపత్యాన్ని అంతం చేయడానికి దీనిని 2012 మార్చిలో ప్రారంభించారు. బ్యాంక్ బజార్ నివేదిక ప్రకారం, 2023 ఏప్రిల్ నాటికి భారతదేశంలో 8.6 కోట్ల క్రెడిట్ కార్డులు చెలామణిలో ఉన్నాయి. ఈ సంఖ్య 2022 ఏప్రిల్‌లో 7.5 కోట్ల నుండి 15 శాతం పెరిగింది. 2024 ప్రారంభం నాటికి క్రెడిట్ కార్డుల సంఖ్య 10 కోట్లు దాటుతుందని భావిస్తున్నారు.

## కేరళలో విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న ఏఐ టీచరమ్మ..!


**చక్కటి చీరకట్టుతో ఆకట్టుకుంటున్న ఐరిస్ టీచరమ్మ**
**పాఠాలు చెబుతుంటే ఆసక్తి కనబరుస్తున్న విద్యార్థులు**
**విద్యార్థుల సందేహాలను సైతం నివృత్తి చేస్తున్న వైనం**

**మార్చి6 (జర్నలిస్ట్ వార్త):**



ప్రస్తుతం అన్ని రంగాలలో అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగం అంతకంతకు పెరగుతోంది. మీడియా, మోడలింగ్ ఇలా ప్రతి చోట కృత్రిమ మేధతో రూపొందిన ప్రతిమలు పని చేస్తున్నాయి. ఇదేకోవలో తాజాగా విద్యారంగంలో కూడా ఏఐ ప్రవేశించింది. కేరళలో ఏఐ టీచర్మ ఎంచక్కా విద్యార్థులకు పాఠాలు చెబుతోంది. కేరళ రాజధాని తిరువనంతపురంలోని కేటీసిటీ స్కూల్ యాజమాన్యం ఇలా తమ విద్యార్థులకు ఏఐతో రూపొందిన టీచరమ్మతో పాఠాలు చెప్పిస్తున్నారు. ఈ ఏఐ టీచరమ్మకు ఐరిస్‌గా పేరు కూడా పెట్టడం జరిగింది.
అటల్ టింకరింగ్ ల్యాబ్ ప్రాజెక్ట్‌లో భాగంగా దీన్ని మేకర్‌ల్యాబ్స్ ఎడ్యుటేక్ సహకారంతో రూపొందించారు. చక్కటి చీరకట్టులో అచ్చం మహిళ గొంతులో ఐరిస్ పాఠాలు బోధిస్తుంటే విద్యార్థులు ఆసక్తిగా వింటున్నారని పాఠశాల యాజమాన్యం చెబుతోంది. పిల్లలకు పాఠాలు అర్థమయ్యేలా చెప్పడంతో పాటు వారి సందేహాలను సైతం నివృత్తి చేస్తోందట. ఇది బహుభాషల్లో మాట్లాడగలదని రూపకర్తలు వెల్లడించారు. ఐరిస్ పాఠాలు చెబుతున్న వీడియోను మేకర్‌ల్యాబ్స్ ఎడ్యుటేక్ వారు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయడంతో అది కాస్తా వైరల్ అవుతోంది.

# సోనీలివ్ ఫ్లాట్ ఫామ్ పైకి 'భ్రమయుగం'



మలయాళంలో ఈ ఏడాది ప్రారంభంలో ఎక్కువ మంది ఎక్కువ రోజుల పాటు మాట్లాడుకున్న సినిమా 'భ్రమయుగం'. మమ్ముట్టి ప్రధానమైన పాత్రను పోషించిన ఈ సినిమాకి రాహుల్ సదాశివన్ దర్శకత్వం వహించాడు. ఫిబ్రవరి 15వ తేదీన ఈ సినిమా అక్కడ విడుదలైంది. 'భ్రమయుగం .. ఇది కలియుగానికి వికృత రూపం' అంటూ మమ్ముట్టి అందరిలో ఉత్కంఠను రేకెత్తించారు.

సాధారణంగా సీనియర్ స్టార్ హీరోలు హారర్ థ్రిల్లర్ సినిమాలు చేయరు. అందునా ఆ హారర్ తమ పాత్ర వైపు నుంచి ఉండటానికి పెద్దగా ఆసక్తిని చూపించరు. అయినా మమ్ముట్టి ఈ సినిమాను అంగీకరించడమే అందరిలో కుతూహలం పెరగడానికి ప్రధానమైన కారణమైంది. ఈ ఆసక్తినే చాలా వేగంగా ఈ సినిమాను 50 కోట్ల క్లబ్ లోకి చేర్చింది. చాలా తక్కువ బడ్జెట్ లో చేసిన గొప్ప ప్రయోగంగా నిలిచింది. అలాంటి ఈ సినిమా ఇప్పుడు ఓటీటీకి రావడానికి రెడీ అవుతోంది. ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులను సోనీ లివ్ వారు తీసుకున్నారు. ఈ నెల 15వ తేదీ నుంచి స్ట్రీమింగ్ చేయనున్నట్టు అధికారికంగా ప్రకటించారు. మలయాళంతో పాటు మిగతా భాషల్లోను ఈ సినిమా ప్రేక్షకులను పలకరించనుంది. తెలుగు వెర్షన్ కి సంబంధించి పెద్దగా పబ్లిసిటీ లేకపోవడం వలన, ఈ సినిమాను చాలామంది థియేటర్స్ లో చూడలేకపోయారు. ఓటీటీ వైపు నుంచి ఈ సినిమా మంచి రెస్పాన్స్ ను రాబట్టే అవకాశాలు ఉన్నాయి.

# తండ్రయిన యంగ్ హీరో శర్వానంద్.. సోషల్ మీడియా వేదికగా వెల్లడి



టాలీవుడ్ యంగ్ హీరో శర్వానంద్ తండ్రయ్యాడు. శర్వా తన 40వ పుట్టిన రోజు సందర్భంగా ఈ విషయాన్ని తాజాగా సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. అతని భార్య రక్షితా రెడ్డి పండంటి పాపకు జన్మనిచ్చారు. తన చిన్నారికి 'లీలా దేవీ మైనేని' అని నామకరణం చేసినట్లు ఆయన తెలిపారు. కాగా, శర్వానంద్, రక్షితారెడ్డి జంటకు 2023 జూన్‌లో వివాహమైన విషయం తెలిసిందే. శర్వా భార్య హైకోర్టు న్యాయవాది కూతురు. ఇక శర్వానంద్ ఇవాళ తన బర్త్‌డే సందర్భంగా తాను నటిస్తున్న మూడు కొత్త సినిమాల అప్‌డేట్స్ ఇచ్చిన విషయం తెలిసిందే. వాటిలో ఒకటి చివరి షెడ్యూల్‌లో ఉండగా.. మరో రెండు సెట్స్ పైకి వెళ్లేందుకు రెడీ అవుతున్నాయి. ఇక ఈ మూడు సినిమాల్లో కూడా శర్వానంద్ మూడు డిఫరెంట్ రోల్స్‌లో కనిపించనున్నారు. శర్వా తన 35వ సినిమాని టాలీవుడ్ యంగ్ డైరెక్టర్ శ్రీరామ్ ఆదిత్యతో చేస్తున్నాడు. ఈ మూవీలో ఉప్పెన ఫేమ్ కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ సినిమాకి 'మనమే' అనే క్లాసీ టైటిల్‌ను ఖరారు చేశారు. ఇక అతని 36వ చిత్రం యూవీ క్రియేషన్స్ బ్యానర్‌లో తెరకెక్కనుంది. ఈ మూవీకి అభిలాష్ రెడ్డి కంకర దర్శకుడు. ఇందులో శర్వా సరసన మాళవిక నాయర్, సంయుక్త మీనన్, సాక్షి వైద్య హీరోయిన్లుగా నటిస్తున్నారు. అలాగే 37వ ప్రాజెక్ట్‌ని 'సామజవరగమన' డైరెక్టర్ రామ్ అబ్బరాజు దర్శకత్వంలో చేయబోతున్నారు.




# ఈ సినిమాలో నేను భయపడతాను.


## ఆడియన్స్ ని సినిమా భయపెడుతుంది

## : అనన్య నాగళ్ల

తెలుగు అమ్మాయిగా .. తెలుగు తెరపై ప్రయాణం చేస్తున్న కథానాయికలలో అనన్య నాగళ్ల ఒకరు. యూత్ లో ఆమెకి మంచి క్రేజ్ ఉంది. 'మల్లేశం' .. 'వకీల్ సాబ్' .. 'శాకుంతలం' సినిమాలు ఆమెకి మంచి పేరు పెట్టాయి. ఆమె తాజా చిత్రంగా ప్రేక్షకుల ముందుకు రావడానికి 'తంత్ర' సిద్ధమవుతోంది. క్షుద్ర శక్తుల నేపథ్యంలో రూపొందిన ఈ సినిమా, త్వరలో థియేటర్లకు రానుంది. తాజాగా 'సుమన్ టీవీ'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో అనన్య మాట్లాడుతూ .. 'తంత్ర' సినిమా కథ వినగానే ఓకే చెప్పాను .. అంతగా నాకు నచ్చింది. ఒక రకంగా ఇది లేడీ ఓరియెంటెడ్ మూవీ అనే చెప్పాలి. ఈ సినిమాలో నా పాత్ర చాలా బాగుంటుంది. ఆడియన్స్ కి వెంటనే కనెక్ట్ అవుతుందనే నమ్మకం నాకు ఉంది. ఈ సినిమాలో నేను భయపడతాను .. ఆడియన్స్ ను సినిమా భయపెడుతుంది" అని అంది. " తెలుగులో నాకు సమంత అంటే చాలా ఇష్టం. సమంత తన కెరియర్ గ్రాఫ్ ను పెంచుకుంటూ వెళ్లిన విధానం నాకు నచ్చుతుంది. ఆమె పాత్రల ఎంపిక కూడా నాకు నచ్చుతుంది. క్యూట్ గా కనిపిస్తూనే నటనకి ప్రాధాన్యత గల బలమైన పాత్రలను పోషించవచ్చని నాకు అర్థమైంది. అప్పటి నుంచి ఆ రూట్లోనే వెళుతున్నాను" అని చెప్పింది.

# ప్రభాస్..నేను సిద్ధమే కానీ?

[illegible] సినిమా చేయబోతున్నారని అభిమానులు ఎంతో కాలంగా ఆసక్తిగా ఎదురు చూస్తోన్న సంగతి తెలిసిందే. ప్రభాస్ పాన్ ఇండియా స్టార్ అయిన దగ్గర నుంచి ఈ ప్రశ్న తరుచూ తెరపైకి వస్తూనే ఉంది. స్నేహితుడు పాన్ ఇండియా స్టార్ అయ్యాడు? మరి ఆ ప్రాణ స్నేహి తుడు కూడా పాన్ ఇండియా స్టార్ ని చేసేదెప్పుడు? అందుకు డార్లింగ్ సిద్ధంగా ఉన్నాడా? అని చాలాసార్లు అభిమానులు కోరారు. తాజాగా వాటన్నింటిపై గోపీ చంద్ క్లారిటీ ఇచ్చేసారు. ఇద్దరు కలిసి సినిమా చేయడా నికి సిద్ధంగా ఉన్నామని..కానీ కథే కుదరడం లేదని తొలిసారి ఓపెన్ అయ్యారు. ఇంతకు మందు చాలాసార్లు ఈ ప్రశ్న గోపీచంద్ ముందుకు వెళ్లినా? స్కిప్ కొట్టేవారు. కానీ ఈసారి మాత్రం ఎలాంటి స్కిప్ లు లేకుండా డైరెక్టర్ అన్సర్ ఇచ్చారు. అలా స్కిప్ కొట్టడానికి అనేక కారణాలుండేవి అనుకోండి. కానీ ఈసారి ఆఛాన్స్ తీసుకో లేదు. ఇద్దరు కలిసి ఓ సినిమా చేయాలని ఎప్పటి నుంచో చేయాలనుకుంటున్నామని అన్నారు. కానీ ఆ టైమ్ ఎప్పుడు వస్తుందో? వచ్చినప్పుడు ఆలోచించకుండా ముందుకు వెళ్తాం అన్నారు. గోపీచంద్ క్లారిటీతో ఇద్దరి ఇమేజ్ కి తగ్గ స్టోరీ దొరికడమే ఆలస్యం అనిపిస్తుంది. గోపీచంద్ ఇంతవరకూ పాన్ ఇండియా లో సినిమాలు చేయలేదు. అలాగే 100 కోట్ల క్లబ్ లోనూ చేరలేదు. కొంత కాలంగా ఆయనకు సరైన సక్సెస్ లేని సంగతి తెలిసిందే. రకరకాల ప్రయత్నాలు చేస్తున్నా ఫలించడం లేదు. మార్కెట్ పరంగానూ కాస్త డౌన్ లోనే ఉన్నారు. ఇలాంటి సమయంలో డార్లింగ్ తో సినిమా అంటూ ప్రకటన ఇవ్వడం అభిమానుల్లో జోష్ ని నింపుతుంది. ప్రభాస్-గోపీ చంద్ మంచి స్నేహితులు అన్న సంగతి తెలిసిందే. ఇద్దరు వర్షం సినిమాలో కలిసి నటించిన సంగతి విధితమే. అందులో ప్రభాస్ హీరో అయితే..గోపీచంద్ విలన గా నటించాడు. మరి కొత్త సినిమాలో ఇద్దరు హీరోలవుతారా? వర్షం సన్నివేశాన్ని తలపిస్తారా? అన్నది చూడాలి.



# నాగార్జున ఈసారి డైరెక్టర్ సొంత కథతో..



కింగ్ నాగార్జునతో నా సామిరంగ అంటూ వచ్చి సూపర్ హిట్ అందుకున్నాడు డైరెక్టర్ విజయ్ బిన్ని. కొరియోగ్రాఫర్ గా ఎన్నో సూపర్ హిట్ సాంగ్స్ ఇచ్చిన అతను సడెన్ గా మెగా ఫోన్ పట్టుకోవాలని ఎందుకు అనిపించిందో కానీ నాగార్జునను కలిసి ఒక కథ చెప్పగా ఆ కథ ఓకే కానీ మలయాళంలో హిట్టైన పొరింజు మరియం జోస్ సినిమా చూపించి దీన్ని తెలుగులో తీద్దాం నీ వెర్షన్ తీసుకుని రా అని నాగార్జున చెప్పాడట. అలా ఆ సినిమాను మరో రైటర్ కి కూడా ఇవ్వడం విజయ్ బిన్ని వెర్షన్ కాస్త కొత్తగా ఉండటంతో అతనితో సినిమా చేయడం జరిగింది. విజయ్ బిన్ని డైరెక్టర్ గా తొలి సినిమానే హిట్ అందుకున్నడు. అయితే రీమేక్ కథతో హిట్ అందుకున్న ఈ డైరెక్టర్ ఇప్పుడు సొంత కథతో సినిమా చేయాలని అనుకుంటున్నాడట. అసలు నాగార్జునకు తన సొంత కథతోనే సినిమా చేయాలనే ప్రపోజల్ తో వెళ్లాడు కానీ రీమేక్ ఇచ్చి చేయమన్నారు. ఆ సినిమా డైరెక్షన్ లో ఫుల్ మార్కులు పడ్డాయి కాబట్టి కచ్చితంగా నాగార్జున విజయ్ బిన్ని సొంత కథతో కూడా సినిమా చేసే ఛాన్సులు ఉన్నాయి. ప్రస్తుతం నాగార్జున ధనుష్ సినిమాలో నటిస్తున్నాడు. ఆ సినిమాతో పాటుగా తన 100వ సినిమా ప్లానింగ్ లో కూడా ఉన్నాడు. హిట్ ఇచ్చిన విజయ్ బిన్నితోనే మరో సినిమా చేయాలని ఉన్నా మధ్యలో మరో సినిమా చేయాలనే ప్లానింగ్ లో ఉన్నాడని తెలుస్తుంది. మరి నాగార్జున 100వ సినిమా ఏ డైరెక్టర్ చేతిలో పెడతాడు. ఆ సినిమా ఎలా ఉండబోతుంది అన్నది చూడాలి. అక్కినేని ఫ్యాన్స్ మాత్రం నాగార్జున నా సామిరంగ తో తిరిగి ఫాం లోకి రావడం పండుగ చేసుకుంటున్నారు. ఇదే జోష్ లో వరుసగా క్రేజీ కాంబినేషన్ సెట్ చేస్తే చూడాలని అనుకుంటున్నారు. రాజమౌళి మహేష్ కాంబో సినిమాలో నాగార్జున కూడా ఉంటాడని ఇన్నర్ టాక్. అదే నిజమైతే మాత్రం నాగార్జున కూడా ఆ సినిమాకు హైలెట్ అంశాల్లో ఒకరిగా ఉంటారని చెప్పొచ్చు. నా సామిరంగ సక్సెస్ మీట్ లో ఇక మీదట ప్రతి సంక్రాంతికి సినిమాతో వస్తానన్నారు. వచ్చే సంక్రాంతికి కూడా మరో సినిమాతో వస్తానని చెప్పారు. మరి ఇంతవరకు నాగార్జున నెక్స్ట్ సినిమాపై ఎలాంటి అప్డేట్ రాలేదు. మరి నెక్స్ట్ సంక్రాంతికి ఏ సినిమా చేయాలనే ఆలోచనలో నాగార్జున ఉన్నారన్నది తెలియాల్సి ఉంది.